TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

సంపుటి: 15 సంచిక: 97 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ శుక్రవారం 23-05-2025 పేజీలు :8 వెల,రూ : 2



3 రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవం 3వ



TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana



హిందూ ఏక్తా యాత్ర చేస్తున్నప్పుడే 3లో..

సంపుటి: 15 సంచిక: 97 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ శుక్రవారం 23-05-2025 పేజీలు :8 వెల,రూ : 2




## 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు
# రాజీవ్ యువ వికాసం

- జూన్ 02న సాంక్షన్ లెటర్స్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి సహకరించండి
- అన్ని బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ రాజీవ్ యువ వికాస పథకాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి
- రాష్ట్ర స్థాయి నోడల్ అధికారిని నియమించండి.
- మానవ వనరుల అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించిన ప్రజా ప్రభుత్వం
- వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ వైపు దేశం మొత్తం చూస్తున్నది
- వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం ఆయిల్ ఫామ్ పంట రుణాల విషయంలో ఉదారంగా వ్యవహరించండి
- 12600 కోట్ల రూపాయలతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించాం
- సామాజిక బాధ్యతను నెరవేర్చే క్రమంలో బ్యాంకర్లు ముందంజలో ఉండాలి
- రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్బీసీ) సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2లో..

# పాక్‌ను మోకాళ్లపై నిలబెట్టాం

జైపూర్, తెలంగాణవాణి:
దాయాది దేశం పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ద్వారా కేవలం 22 నిమిషాల్లో పాకిస్థాన్‌లోని తొమ్మిది ఎయిర్ బేస్‌లను ధ్వంసం చేసిందన్నారు. పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన చర్యలు ప్రపంచం మొత్తం చూసిందన్నారు. అంతేకాదు.. శత్రువులు సైతం ఈ ఫలితాన్ని చవి చూశారని తెలిపారు. గురువారం రాజస్థాన్‌లోని బికనీర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఏప్రిల్ 22వ తేదీన ఉగ్రవాదులు తమ మతాన్ని గుర్తించి.. సోదరీమణుల సిందూరాన్ని తుడిచి పెట్టారని గుర్తు చేశారు. సిందూర్ విస్ఫోటంగా మారితే.. దానిని అందరూ చూస్తారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రధాని మోదీ చేసిన ఈ వ్యాఖ్యలకు బికనీర్ సభలో ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది.పహల్గాం దాడిలో ఉగ్రవాదుల తుపాకీల నుంచి వచ్చిన తూటాలు..1.4 బిలియన్ల భారతీయుల గుండె లను చీల్చాయన్నారు. ప్రతి భారతీయుడు ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి కలిసి రావాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పిలుపు నిచ్చారు. భారత సాయుధ దళాల ధైర్యం కారణంగానే మనం ఈ రోజు ఇలా బలంగా నిలబడ గలిగామన్నారు. త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా.. అవి పక్కద్బందీ వ్యూహా రచన చేశాయని పేర్కొన్నారు. తద్వారా పాకిస్థాన్ మనకు తలవంచిందన్నారు. ఇంకా చెప్పాలంటే పాకిస్థాన్‌కు మోకాళ్లపై నిలబెట్టామన్నారు. భారతదేశానికి హక్కుగా రావాల్సిన నీటిని పాకిస్తాన్ పొందిందని ఆరోపించారు. భారతీయుల రక్తంతో ఆడుకున్నందుకు పాకిస్థాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చ రించారు. ఇకపై పాకిస్తాన్‌తో ఎలాంటి వాణిజ్యం లేదా చర్చలు ఉండవన్నారు. ఒక వేళ చర్చలు జరిగితే పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి మాత్రమేనని ఈ సందర్భంగా ప్రధాని మోదీ కుండ బద్దలు కొట్టారు. అణుయుద్ధం బెదిరింపులకు భారతదేశం భయ పడబోదన్నారు. అయితే పాకిస్తాన్‌లోని రహీమ్ యార్ ఖాన్ వైమానిక స్థావరం ప్రస్తుతం అత్యవసర చికిత్స కేంద్రం (ఐసీయూ)లో ఉందని ప్రధాని మోదీ వ్యంగ్యంగా అన్నారు.






## భారత్ దాడులతో పాక్‌కు భారీ నష్టం


న్యూఢిల్లీ,మే 22:
పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కారణంగా.. పాకిస్థాన్ తీవ్ర నష్టాలను చవి చూస్తోందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. పాక్ వైమానిక దళానికి చెందిన నాలుగు ఎఫ్ 16 సూపర్ సోనిక్ ఫైటర్ జెట్లను భారత క్షిపణి వ్యవస్థ కూల్చి వేసింది. అలాగే పాకిస్థాన్ వైమానిక దళంలో అత్యంత కీలకమైన సర్గోదా వైమానిక స్థావరం సైతం తీవ్రంగా దెబ్బతిన్నది. ఇందులోని రాడార్ వ్యవస్థ దాదాపుగా ధ్వంసమైంది. దీంతో వీటిని మరమ్మతులు చేయించాలంటే.. దాదాపు 100 మిలియన్ డాలర్లు అవసరమవుతాయని ఆయా నివేదికలు పేర్కొంటున్నాయి.అయితే ఎఫ్ 16 వల్ల 349.52 మిలియన్ డాలర్లు, సీ 130 తో 40 మిలియన్ డాలర్లు, హెచ్‌క్యూ కారణంగా 200 మిలియన్ డాలర్లతోపాటు రెండు మొబైల్ కమాండ్ సెంటర్లు 10 మిలియన్ డాలర్లు మేర నష్టపోయాయని సోదాహరణగా ఆయా నివేదికలు వివరించాయి.భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో నిషేధిత జైషే మొహమ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద ప్రధాన కార్యాలయాలకు చెందిన తొమ్మిది రహస్య స్థావరాలను నెలమట్టం చేసింది. ఈ దాడుల్లో దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించిన సంగతి తెలిసిందే.సరిగ్గా గత నెల ఇదే రోజు.. అంటే ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. ఈ ఘటనకు పాకిస్థాన్ కారణమని భారత్ ఆధారాలను సేకరించింది. ఈ నేపథ్యంలో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ చర్యలు చేపట్టింది. అందులోభాగంగా సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. అలాగే పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంది. ఆ క్రమంలో సిమ్లా ఒప్పందాన్ని పాక్ రద్దు చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాంటి వేళ భారత్.. ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందుకు ప్రతిగా పాకిస్థాన్ భారత్ సరిహద్దుల్లోని భూభాగంపైకి డ్రోనులు, క్షిపణులతో దాడి చేసింది. ఈ దాడిలో 27 మంది భారతీయులు మరణించగా.. 70 మంది గాయపడ్డారు. అనంతరం పాకిస్థాన్ దిగి వచ్చింది. దీంతో ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. కానీ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మాత్రం ఇంకా కొనసాగుతోన్న విషయం విదితమే.

## నేడు సంగారెడ్డి జిల్లాకు
# సీఎం రేవంత్

హైదరాబాద్.తెలంగాణవాణి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో బసవేశ్వర విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి, కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభిస్తారు. రూ. 494.67 కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేస్తారు. అనంతరం పస్తాపూర్ లో ఏర్పాటు చేసిన బహిరంగసభకు సీఎం హాజరై ప్రసంగిస్తారు.



## రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి
# సహకరించండి



వరంగల్ ,తెలంగాణవాణి
తెలంగాణ రాష్ట్రంలో పరుగులు పెడుతున్న అభివృద్ధికి అనుగుణంగా రైల్వే వ్యవస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వే స్టేషన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా "వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం" ద్వారా ప్రారంభమైన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ కవిత
# ధిక్కార స్వరం
### కేసీఆర్‌కు కవిత సంచలన లేఖ



హైదరాబాద్, తెలంగాణవాణి:
తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ కవిత ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ తీరుపై నేరుగా కేసీఆర్‌కే ప్రశ్నలు సంధించారు కవిత. తన సందేహాలను వ్యక్తం చేస్తూ గురువారం నాడు కేసీఆర్‌కు సంచలన లేఖ రాశారు కవిత. ఈ లేఖలో బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ వ్యవహారాన్ని పరోక్షంగా ప్రస్తావించారు కవిత. ఇంకా ఈ లేఖలో ఆమె ఏమన్నారు.. కేసీఆర్‌కు ఎలాంటి ప్రశ్నలు సంధించారనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..బీఆర్ఎస్ నిర్ణయాలు, వ్యవహారాలపై సూటిగా ప్రశ్నలు సంధిస్తూ పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాశారు ఎమ్మెల్సీ కవిత. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖలో ఆరోపించారు. మై డియర్ డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత.. బీజేపీతో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తన సందేహాలను వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తు అంశంపై సిల్వర్ జూబ్లీ సభలో కూడా క్లారిటీ ఇవ్వలేదన్నారు. బీజేపీ మీద రెండు నిమిషాలే మాట్లాడారని.. ఆ పార్టీపై ఇంకా బలంగా మాట్లాడాల్సిందని కవిత అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటారేమో అనే చర్చ మొదలైందన్నారు కవిత. తాను సఫర్ అయ్యాను కదా.. బహుశా అందుకని కావొచ్చు అని కవిత తన లేఖలో పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందని కవిత తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.

# మరో ఎన్‌కౌంటర్
## ఐదుగురు మావోలు హతం



ఛత్తీస్‌గఢ్, తెలంగాణవాణి:
మావోయిస్టులకు కోలుకోలే దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో (%జుఅషెశీబత్‌వతీ%) మావోయిస్టు కీలక నేత నంబాల కేశవరావు మృతి చెందడం మావోయిస్టుల ఊహించని దెబ్బే. నిన్నటి ఎన్‌కౌంటర్ ఘటన మరవక ముందే ఈరోజు (గురువారం) మరోసారి ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలో మరోసారి కాల్పుల మోత మోగింది. తుమ్రేల్ అడవుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు.వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురు దెబ్బ తగులుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా నిన్న మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణం నుంచి మావోయిస్టు శ్రేణులు కోలుకోక ముందే వరుస ఎన్‌కౌంటర్‌లు కొనసాగుతున్నాయి. ఈరోజు బీజాపూర్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మరణించినట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. మావోయిస్టు పార్టీకి కంచు కోటగా ఉన్న అబూజ్‌మడ్ మొత్తం భద్రతాబలగాల హస్తగతమైంది. భద్రతాబలగాలు వరుస ఎన్‌కౌంటర్లు చేస్తున్నారు. దేశంలో మావోయిస్టు పార్టీలను పూర్తిగా కూకటి వేళ్లతో పెకిలించి వేస్తామంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేపట్టిన ఆపరేషన్ కగార్ గత ఏడాది జనవరిలో ప్రారంభమైంది. అప్పటి నుంచి మావోయిస్టుల కంచుకోటలో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. గత కొంతకాలంగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకుంటున్నాయి. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం అంతా కూడా వార్ జోన్‌గా మారింది.

## ధాన్యానికి, పత్తికి, ఇతర పంటలకు
# నష్టం కలగకుండా చూడండి

- నాలాలు, మ్యాన్ హెూళ్లను మూసి ఉంచండి
- వర్షాలపై కలెక్టర్లకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు



హైదరాబాద్, తెలంగాణవాణి:
: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు గురువారం జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షపాతం కారణంగా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రీమాన్సూన్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ధాన్యం, పత్తి కొనుగోలు, పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇతర వ్యవసాయ కార్యకలాపాల పై సమీక్షించారు. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అల్పపీడనం కారాణంగా రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులను రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందు కుమార్ కలెక్టర్లకు వివరించారు. రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. తదుపరి పదిహేను రోజులు జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు విషయంలో, కలెక్టర్లకు ఎస్.ఓ.పి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) ఖచ్చితంగా అనుసరించాలని, అనూహ్య వర్షాల వల్ల ధాన్యానికి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో సరిపడిన పరిమాణంలో డిఏపీ, కాంప్లెక్సులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సి.ఎస్ తెలియజేశారు. నకిలీ పత్తి విత్తనాల ముప్పును అరికట్టేందుకు జిల్లా స్థాయి, మండల స్థాయి, టాస్క్ ఫోర్స్ సమావేశాలు వెంటనే నిర్వహించాలని సి.ఎస్ ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయం, సరఫరా కు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులతో కలసి ప్రెస్ మీట్ నిర్వహించి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన ముందు జాగ్రత్త చర్యల వివరాలను ప్రజలకు తెలియచేయాలని కలెక్టర్లకు సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో తెరచి ఉన్న నాలాలు, మాన్హోల్స్ మూసి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాల కారణంగా నగరంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా నివారించేందుకు ఫైర్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాలలో వరద ముంపు ఏర్పాడితే కాపాడెందుకు ప్రత్యేక బృందాలను మోహరించారమని తెలిపారు. సివిల్ సప్లైస్ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపీ, ఎవీఔూదీ ఎండీ అశోక్ రెడ్డి, ఇతర అధికారులు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




ఉద్యోగ అవకాశాలు రానటువంటి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాష్ట్రంలోఐదు లక్షల మందికి రాజీవ్ యువ వికాస పథకం సాంక్షన్ లెటర్స్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం జూన్ 02న అందించాలని ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి బ్యాంకర్లు సహకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. గురువారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యాబుద్ధులు నేర్చిన మానవ వనరులు ఖాళీగా ఉండటం వల్ల లాభం కంటే, సమాజానికి నష్టమే ఎక్కువగా ఉంటుందని, ఆ నష్టం జరగకుండా ఉండాలని వారి మేధస్సును ఉత్పత్తి రంగంలో వినియోగించి జిడిపి కి పెద్ద ఎత్తున ఉపయోగం ఉండే విధంగా రాజీవ్ యువ వికాస పథకం తీసుకువచ్చామని వివరించారు. ఐదు లక్షల మంది యువతకు 9 వేల కోట్ల రూపాయలు సాయం చేసే పథకం దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా తీసుకురాలేదని అన్నారు. పెద్ద ఎత్తున తీసుకొస్తున్న ఈ పథకాన్ని మంచి మనసుతో బ్యాంకర్లు ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. రాజీవ్ యువ వికాస పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 6,250 కోట్ల రూపాయలు సబ్సిడీ రూపేణా ఇస్తున్నదని తెలిపారు. గతంలో యువతకు స్వయం ఉపాధి కింద రుణాలు ఇచ్చే సమయంలో 70 శాతం రుణం, 30 శాతం సబ్సిడీ ఉండేదని ఇప్పుడు ఇది రివర్స్ గా ఉందన్న విషయాన్ని బ్యాంకర్లు గ్రహించాలన్నారు. 8 లక్షల కోట్ల రూపాయల పైబడి లక్ష్యంగా పెట్టుకున్న వార్షిక రుణ ప్రణాళికలో రాజీవ్ యువ వికాస పథకం కోసం బ్యాంకర్లు 0.2 శాతం మాత్రమే వెచ్చించాల్సి ఉంటుందన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి ప్రజా ప్రభుత్వం బాగా చదివిస్తున్నారు. తద్వారా విద్యలో నైపుణ్యం కలిగిన యువత ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని చెప్పారు. ఉద్యోగ అవకాశాలు రాని వారి మేధస్సును కూడా ఈ సమాజానికి వాడాలని వారి మేధస్సును వ్యాపారంలో కానీ ఉత్పత్తి రంగంలో వాడితే ఆ సమాజానికి మంచి మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ మంత్రిమండలి ఆలోచన చేసి యువత కోసం ఈ పథకం తీసుకొచ్చామని వివరించారు. జూన్ 02న 5 లక్షల మంది యువతకు సాంక్షన్ లెటర్స్ పంపిణీ చేయాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రత్యేక నోడల్ అధికారిని ఎస్ఎల్బీసీ కన్వీనర్ నియామకం చేయాలని కోరారు. ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో అన్ని బ్యాంకుల తో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర స్థాయి నోడల్ అధికారి పర్యవేక్షించాలని సూచించారు.

### మానవ వనరులపై ప్రత్యేక దృష్టి

తెలంగాణ రాష్ట్రంలో మానవ వనరులను అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ముందుకు వెళుతున్నదని చెప్పారు. ఇందుకోసం రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్య పైన పెద్ద ఎత్తున దృష్టి సారించి స్కూల్ నుంచి యూనివర్సిటీ వరకు ప్రొఫెషనల్ కాలేజీల్లో చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తూ విద్యావంతులైన మానవ వనరులను పెద్ద ఎత్తున ఈ సమాజానికి ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని వెల్లడించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం వైపు దేశం మొత్తం చూస్తున్నదన్నారు. అభివృద్ధికి కావలసిన ఇంఫ్రాస్ట్రక్చర్ను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని చెప్పారు.

### వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత

ప్రజా ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ఇందులోనూ ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రానికి కూడా డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆయిల్ ఫామ్ పంటలకు రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకులో ఉదారంగా వ్యవహరించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా రెండు లక్షల రుణాలు ఉన్న రైతులందరికీ ఏకకాలంలో 21 వేల కోట్ల రూపాయలను బ్యాంకుల్లో జమ చేశామని గుర్తు చేశారు. పెట్టుబడి సహాయంగా రైతులకు రైతు భరోసా అందిస్తున్నామని రైతు బీమా ప్రీమియం డబ్బులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తున్నదని తెలిపారు.

### 12600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం

అడవిలో అనాదిగా ఇబ్బందులు పడుతున్న అడవి బిడ్డల జీవన ప్రమాణాలు పెంచడానికి లక్ష్యంగా పెట్టుకొని ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొంది ఉన్న ఆరు లక్షల 70 వేల ఎకరాలను సౌర విద్యుత్తు ద్వారా సాగులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం 12,600 కోట్ల రూపాయలను కేటాయించామని వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఈ ఏడాది వడ్డీ లేకుండా 20 వేల కోట్లకు పైగా రుణాలు ఇచ్చామని, రానున్న నాలుగు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు రుణాలు ఇచ్చే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడమే కాకుండా రకరకాల వ్యాపారాలు చేసుకోవడానికి కావలసిన మార్గాలను కూడా ప్రభుత్వమే వారికి చూపిస్తున్నదని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్టీసీ లో అద్దె బస్సులు పెట్టుకోవడానికి సహకారం అందిస్తున్నామని, అదేవిధంగా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసుకోవడానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో న్యూ ఎనర్జీ పాలసీ తీసుకువచ్చి 2030 సంవత్సరం నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. హైదరాబాద్ మహానగరంలో మూసి పునర్జీవం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతున్నదని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్డు మధ్యన అనేక రకాలైన క్లస్టర్ తో పరిశ్రమల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. సామాజిక బాధ్యతను నెరవేర్చే క్రమంలో బ్యాంకర్లు ముందంజలో ఉండాలని సూచించారు. ప్రభుత్వాలు బ్యాంకింగ్ రంగం రెండు కలిసి సామాజిక బాధ్యతను నెరవేర్చడానికి ముందుకు వెళితే సమాజంలో అశాంతి లేకుండా ఉంటుందన్నారు. సమాజం శాంతియుతంగా ఉంటేనే అభివృద్ధి ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ శ్రీధర్, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్, నాబార్డ్ సీజిఎం ఉదయ్ భాస్కర్, ఎస్బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ కుమార్, ఎస్ ఎల్ బి సి కన్వీనర్ ప్రకాష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మూడు రైల్వే స్టేషన్ల ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ



వరంగల్:మే 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

తెలంగాణలో మూడు రైల్వే స్టేషన్లను వర్చువల్ గా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, గురువారం ప్రారంభించారు. అమృత్ భారత్ స్కీములో భాగంగా అభివృద్ధి పరిచిన వరంగల్,కరీంనగర్,బేగంపేట్,రైల్వే స్టేషన్ ను గురువారం పునర్: ప్రారంభించారు.దేశవ్యాప్తంగా రీ డెవలప్ చేసిన 103 అమృత్ భారత్,రైల్వే స్టేషన్లను జాతికి అంకితం చేశారు. రాజస్థాన్ లో ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ కార్యక్రమానికి హాజరైన ప్రధాని దేశవ్యా ప్తంగా అన్ని స్టేషన్లను ఒకేసారి వర్చువల్ గా ప్రారంభించారు.వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం 25.41 కోట్ల నిధులతో అమృత భారత్ పథకం కింద వరంగల్ రైల్వే స్టేషన్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.అంతర్జా తీయ ప్రమాణాలకు దీటుగా వరంగల్ రైల్వే స్టేషన్ రూపుదిద్దా రు.కాకతీయుల కలలు.స్టేషన్లో ప్రయాణికులను ఆకట్టుకున్నాయి.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర ఉక్కు గనుల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,మహబూబ్ నగర్ ఎంపీ గళ్ళ అరుణ,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్ధన్నపేట శాసనసభ్యులు నాగ రాజు,తోపాటు శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య,రైల్వే అసి స్టెంట్ జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ ఏసీ ఎమ్ శ్రీరామ్ మూర్తి,మేయర్ గుండు సుధా రాణి,జిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీ'ని కలిసిన ఏసిపి మాధవి



హుజురాబాద్:మే 22 (తెలంగాణ వాణి)

హుజురాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి)గా వి.మాధవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా,ఆమె కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిశారు.పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో,నూతనం గా బాధ్యతలు స్వీకరించిన ఏసిపి మాధవి,కమిషనర్ గౌష్ ఆలంకు పూల మొక్కను అందించారు.ఈ సందర్భంగా,పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం,ఏసిపి మాధవికి శుభాకాం క్షలు తెలియజేస్తూ,ఆమెకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.హుజురాబాద్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు,ప్రజల కు మెరుగైన సేవలు అందించడానికి మాధవి కృషి చేయాలని ఆకాంక్షిం చారు.ఏసిపి మాధవి మాట్లాడు తూ,హుజురాబాద్ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మార్గదర్శనంలో పని చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## పభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై

# ఉద్యమిస్తాం

గురుకుల కళాశాలలు మూసివేయొద్దు.

- పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకే కుట్ర.
- నోటిఫికేషన్ జారీలో తీవ్ర జాప్యం.
- సకాలంలో అడ్మిషన్ ల ప్రక్రియ ప్రారంభించాలి.
- సివోఈ బాలుర హాస్టల్ తరలింపు నిలిపివేయాలి.
- బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్



కరీంనగర్ టౌన్:మే 21(తెలంగాణ వాణి)

సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలను మూసి వేయవద్దని, ప్రభుత్వం అవలంబి స్తున్న విద్యావ్యతరేక విధానాలపై ఉద్యమిస్తామని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు,యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్ అన్నారు.పేద విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య చదువు కునేందుకు అనుకూలంగా ఉన్న రాష్ట్రంలోని 12 సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలను మూసి వేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అలుగునూర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సివోఈ) గురుకుల విద్యాసంస్థ నుంచి బాలుర హాస్టల్ వేరే ప్రాంతానికి తరలింపును నిలిపివేయాలని కోరారు.గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు సంఖ్య తక్కువగా ఉన్నదనే నెపంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ కళాశాలల మూసివేత నిర్ణయం హేయమైన చర్య అని అన్నారు.అడ్మిషన్ ల నోటిఫికేషన్,సీట్ల భర్తీ ప్రక్రియలో ప్రభుత్వం చేస్తున్న జాప్యం వల్లనే గురుకుల జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి సీట్ల మేరకు విద్యా ర్థులు చేరలేకపోతున్నారని అన్నారు.గురుకుల కళాశాల ప్రవేశాలు,కల్పిస్తున్న వసతులు, నడిపిస్తున్న తీరుపై ప్రచారం కల్పించకపోవడం కూడా ప్రభుత్వం యొక్క తప్పిదమేనన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రవే శాలు జరపకపోవడం వల్ల,పేద విద్యార్థులు గందరగోళంలో పడిపోతున్నారన్నారు.గురుకుల జూనియర్ కళాశాలను మూసి వేయడం వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యలకు పూర్తిగా దూర మయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.సకాలంలో ప్రవేశాల నోటిఫికేషన్ జారీ చేసి,పూర్తి సీట్లు భర్తీ అయ్యేంతవరకు అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించాలన్నారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే ప్రభుత్వ నిర్ణయాలను వెనక్కి తీసుకోని పక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి తీవ్ర ఆందో ళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



జమ్మికుంట:మే 22 (తెలంగాణ వాణి

దళిత వైతాళికుడిగా పేర ౦గాంచిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు.గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసారు.ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం స్వతంత్ర రాకముందు నుండే 1906 నుండి 1930 వరకు అనేక సంఘ సంస్కరణలు చేపట్టి,ఆంధ్రా సభ అనే సంస్థను స్థాపించి,23 దళిత మహిళల హాస్టల్ లను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆయన అన్నారు.అందులో భాగంగానే దళితుల అభ్యున్నతికి సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలు,దళిత మహిళల అభ్యున్నతి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు.నేటి యువతరం ఆయన చూపిన బాటలో నడిచి,సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఏఈ నరేష్,వికాస్ ఆర్.ఐ. భాస్కర్,సినియర్ అసిస్టెంట్ వాణి,టీపీబీ ఓ దీపికా,ఎస్ ఐ.మహేష్,వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్,కుమార్,మొగిలయ్య, పాషా,కుమార్,రాజేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర చేస్తున్నప్పుడే

# నాకు గుండెపోటు వచ్చింది



**-అమ్మవారే నాకు పునర్జన్మనిచ్చింది**

**-కేంద్రమంత్రి బండి సంజయ్**

కరీంనగర్:మే 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

'పాకిస్తాన్ పై చిన్నపాటి యుద్ధమే జరిగిందని భారత సైన్యం పోరాటాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను అడుగుతున్నా. అమెరికా ట్విన్ టవర్స్ పై అల్ ఖైదా దాడి చేసి 6 వేల మందిని చంపితే 10 ఏళ్ల దాకా అగ్రరాజ్యం ఏమీ చేయలేకపోయింది.10 ఏళ్ల తరువాతే ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకుని చంపింది.కానీ పెహల్గాం ఘటన జరిగిన 15 రోజుల్లోనే ఉగ్రవాదుల అంతు చూసిన సైన్యం నా భారత సైన్యానిదే. మన ప్రధాని మోదీ ఎవరు గొప్ప?"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. 'పాకిస్తాన్ లోపలకు వెళ్లి 9 ఉగ్రవాద స్థావరా లను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? పాకిస్తాన్ ఆర్మీకి చెందిన 11 మిలటరీ బేస్‌లను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? 20 శాతం మేరకు పాకిస్తాన్ మిలటరీ మౌలికవసతులను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? మన సైన్యం దెబ్బకు భయపడి యుద్ధం ఆపాలంటూ కాళ్లబేరానికి రావడం చిన్న యుద్ధమా?...ఏది చిన్న యుద్ధమో ఖర్గే సమాధానం చెప్పాలి."అని సవాల్ విసిరారు. రాఫెల్ విమానాలు,భారత సైన్యం పోరాటాలపై రాహుల్ గాంధీ చులకనగా మాట్లాడుతున్నారని దుయబట్టారు.అందుకే రాహుల్ గాంధీకి భారతదేశంలో కంటే పాకిస్తాన్ లోనే ఎక్కువ మంది అభిమానులున్నారని అన్నారు. పాకిస్తాన్ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ట్రెండింగ్ లో ఉండటమే ఇందుకు నిదర్శమ న్నారు.ఇంత భారీ వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా తరలివచ్చిన మీ అందరికీ హ్యాట్సాఫ్.మీ ఉత్సాహం, ఆవేశం,జోష్ చూస్తుంటే సంతోషం పట్టలేకపోతున్నా.నాలో రక్తం ఉరకలేస్తోంది.రెట్టించిన ఉత్సాహం తో పనిచేస్తా.కరీంనగర్ లో ఏక్తా యాత్ర ప్రారంభిస్తే నన్ను హిందూ పిచ్చోడని హేళన చేశారు.ఏక్తా యాత్ర రోజే పోటీ యాత్రలు పెట్టి విచ్చిన్నం చేయాలని చూశారు. ఈరోజు బండి సంజయ్ చాలా అద్రుష్టవంతుడు.తరలివచ్చిన ఈ జనాన్ని చూస్తుంటే ఎందాకైనా పోరాడాలన్పిస్తోంది. గతంలో ఇదే హిందూ ఏక్తా యాత్ర చేస్తుంటే నాకు గుండెపోటు వచ్చింది.పూర్తి స్పృహ కోల్పోయే ముందు నాకు మళ్లీ ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నా. ఎందుకంటే ఇక నా జీవితాన్ని హిందుత్వం,సనాతన ధర్మం కోసమే బతుకుతానని మొక్కిన. అమ్మవారు కరుణించి మళ్లీ నాకు పునర్జన్మనిచ్చింది.అందుకే నా బోనస్ జీవితమంతా కాషాయ జెండా,సనాతన ధర్మం కోసమే. అందుకే పాతబస్తీ వెళ్లి సభ పెట్టి కాషాయ జెండా సత్తా చూపిన.పెహల్గాం ఘటన తరువాత హిందువుల్లో ఐక్యతగా ఉండాలనే ఆలోచన వచ్చింది.మతం పేరు అడిగి బట్టలిప్పి హిందువని తెలిశాకే చంపేశారు.అప్పుడు మోదీ ఏం చేశారో చూశారో తెలుసు కదా?పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి ఆ ఉగ్రవాదులకు నా అన్న వాళ్లు లేకుండా చేసిన సైన్యం మనది. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశాం.అమెరికా ట్విన్ టవర్స్ పై అల్ ఖైదా దాడి చేసి 6 వేల మందిని చంపితే 10 ఏళ్ల దాకా ఏమీ చేయలేదు.10 ఏళ్ల తరువాతే ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకుని చంపింది.కానీ పెహల్గాం ఘటన జరిగిన 15 రోజుల్లోనే ఉగ్రవాదుల అంతు చూసిన సైన్యం నా భారత సైన్యానిదే.పాకిస్తాన్ పై యుద్ధం చిన్నదని తక్కువ చేసిన మల్లికా ర్జున్ ఖర్గేను సవాల్ చేస్తున్నా. పాకిస్తాన్ లోపలకు వెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా?పాకిస్తాన్ ఆర్మీకి చెందిన 11 మిలటరీ బేస్‌లను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా. 20 శాత0 మేరకు పాకిస్తాన్ మిలటరీ మౌలికవసతులను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? మన సైన్యం దెబ్బకు భయపడి యుద్ధం ఆపాలంటూ కాళ్లబేరానికి రావడం చిన్న యుద్ధమా?ఏది చిన్న యుద్దమో ఖర్గే సమాధానం చెప్పాలి.యుద్ధంలో ఎన్ని మన రాఫెల్ విమానాలు ఎన్ని ధ్వంసమయ్యా యో లెక్క చెప్పాలని రాహుల్ గాంధీ మాట్లాడటం సిగ్గుచేటు. మన సైన్య శౌర్య పరాక్రమాలను పొగడాల్సింది పోయి తక్కువ చేసి చూపుతారా?రాహుల్ గాంధీకి భారత దేశంలో కంటే పాకిస్థాన్ లోనే ఎక్కువ మంది అభిమాను లున్నారట.పాకిస్థాన్ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ట్రెండింగ్ లో ఉండటమే నిదర్శనం.ట్రంప్ కు భయపడి మోదీ యుద్ధం ఆపేసిండని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటు.కాంగ్రెస్ హయాంలో యుద్ధం జరిగితే పాకిస్తాన్ ను రెండు ముక్కలు చేసినప్పుడు పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలేదో సమాధానం చెప్పాలి. మన దేశంలో అక్రమంగా నివాస ముంటున్న విదేశీయుల్ని దేశ మంతటా ఏరివేస్తుంటే మీరెందుకు సైలెంట్ గా ఉన్నరు?.వాళ్లకు రేషన్ కార్డులు,ఆధార్ కార్డులు అందించి సబ్సిడీలు ఇచ్చింది నిజం కాదా?. మీకు నిజంగా దేశభక్తి ఉంటే అక్రమంగా ఉంటున్న రోహింగ్యా లను, విదేశీయుల్ని బయటకు పంపే దమ్ముందా?లేనిపక్షంలో వాళ్లను పంపివ్వబోం,రేషన్ కార్డులిస్తాం అని కేంద్రానికి లేఖ రాస్తారా?వాళ్లను ఎట్లా పంపిం చాలో,ఎలాంటి చర్యలు తీసుకో వాలో కేంద్రం చూసుకుంటుంది.ఎన్నాళ్లు బతికామన్నది కాదు.... బతికినన్నాళ్లు ఏం చేశామన్నదే ముఖ్యం.భారత్ ఉఫ్ మని ఊదితే పాకిస్తాన్ ఖతమైపోతది.యుద్ధం ఆగిపోలేదు.పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పోషించినన్నాళ్లు యుద్ధం చేస్తూనే ఉంటాం.తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు.నరేంద్రమోదీ లాంటి మహానుభావుడికి సంఘీభావం తెలపండి.భారత సైన్యానికి బాసటగా నిలవండి.కొంచెం వర్షం పడగానే మనం తడవకుండా దాచుకుంటాం కానీ సరిహద్దుల్లో మంచు,వాన,ఎండ,చలికి వెరవ కుండా పోరాడుతున్న సైనికులకు హ్యాట్సాఫ్ చెబుతున్నా.హిందూ ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడు తున్న కుహానా లౌకిక వాదులకు వార్నింగ్ ఇవ్వడానికే హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నాం.గడప లోపలే మన కులం గడప దాటితే మనమంతా హిందువులం.దీనికి నిదర్శనమే ఏక్తా యాత్ర.భారీ వర్షాన్ని లెక్క చేయకుండా తరలి వచ్చిన ప్రజలందరికీ హ్యాట్సాఫ్. ఆపరేషన్ సింధూర్ లో మహిళా సైనికుల చూపిన వీరోచిత పోరా టాలు భేష్.భార్య ముందు భర్తను, పిల్లల ముందు తండ్రిని,తల్లి ముందు కొడుకును పెహల్గాంలో ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపారు.అందుకే పాకిస్తాన్ పై దాడి చేసి నరేంద్రమోదీ భారత్ సైన్యం సత్తాను చాటి చెప్పారు. భారత సైన్యానికి సంఘీభావంగా, నరేంద్రమోదీకి మద్దతుగా హిందూ ఏక్తా యాత్ర ర్యాలీని కొనసాగిద్దాం

## సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ కుటుంబానికి సిఐటియు ఆర్థిక సహాయం




పెద్దపల్లి/కాల్వ శ్రీరాంపూర్:మే 22 (తెలంగాణ వాణి)

ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ కుటుంబానికి కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాతి పల్లి గ్రామంలో తన ఇంటి వద్ద సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యం లో ఈరోజు గురువారం 32,600/ రూపాయల ఆర్థిక సహకారం అందించారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధు డు,పూర్వ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు ఉద్యమ నిర్మాతల్లో ఒకరు,సింగరేణి గని కార్మిక ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పర్స సత్యనారాయణ 10వ వర్ధంతిని పురస్కరించుకొని సేవ కార్యక్రమం లో భాగంగా కార్మికులు,ఉద్యోగుల నుండి సేకరించిన నిధిని ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా బందెల రాజశేఖర్ కి ఆర్థిక సహకారం అందించడం జరిగిందని అన్నారు.సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ బందెల రాజశేఖర్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని,అనంతరం కార్మిక వర్గ దినపత్రికలైన ప్రజాశక్తి నవ తెలంగాణలో సుదీర్ఘకాలం పాత్రి కేయునిగా పనిచేశారని, ఇలాంటి కామ్రేడ్ కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహకారం అందించడం బాధ్యతగా భావించామని, సిఐటియు కార్మిక వర్గ పోరాటాలు,ఉద్యమాలు తోపాటు ఇలాంటి ఆపదలు సంభవించిన పుడు తనవంతుగా సహాయ సహ కారాలు అందించే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, సిఐటియు జిల్లా కమిటీ చేసిన ఈ కార్యక్రమానికి మానవతా దృక్పథంతో విరాళాలు అందించిన నాయకులకు,కార్యకర్తలకు, కార్మికులకు శ్రేయోభిలాషులందరికీ ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్,బిక్షపతి, మెండే శ్రీనివాస్, సహాయ కార్య దర్శిలు యం,రామాచారి,సిపెల్లి రవీందర్,నాయకులు మేదరి సారయ్య,ఆరేపల్లి రాజమౌళి,ఎం, ఏ గౌస్ఉద్దీన్,అంబాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు,

RNI NO.APTEL/2012/53127
తెలంగాణ వాణి
శుక్రవారం 23-05- 2025



## బిఆర్ఎస్ పార్టీ న్యాయవాదుల పక్షపాతి...

**-కొత్తగూడెం న్యాయవాదులతో ముఖాముఖీ లో ఏనుగుల రాకేష్ రెడ్డి..**



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిఆర్ఎస్ అభ్యర్థి గా పోటీ చేసిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కొత్తగూడెం బార్ అసోసియేషన్ కు విచ్చేశారు. అనంతరం సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదులతో ముఖాముఖి కార్యక్రమంలో రాకేష్ రెడ్డి, లక్కినేని సత్యనారాయణ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని,ముఖ్యంగా న్యాయవాద వృత్తి లో ప్రతిష్ఠను నిలుపుకోవడానికి, వారి ఆరోగ్య భద్రతను, ఆర్థిక స్థిరతను దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని అన్నారు ముఖ్యంగా, న్యాయవాదుల కోసం ప్రత్యేక హెల్త్ కార్డుల అమలు ద్వారా, వైద్య సేవలకు అందుబాటులో కల్పించడమే కాకుండా, కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతకు మేరుగైన భరోసా ఇచ్చిందని నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ఇది రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది న్యాయవాదులకు మరియు వారి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో, దేశం మొత్తం లాక్‌డౌన్ లో ఉండగా, న్యాయవాదులు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేకంగా స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అందరు న్యాయవాదులకు రెండు పర్యాయాలు ఆర్థిక సహకారం అందించారని ఇది అప్పట్లో దేశంలో మరెక్కడా జరుగని విధంగా ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ చర్యలన్నీ న్యాయవాద వృత్తి పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వ దృఢమైన పక్షపాతం, నిబద్ధత, గౌరవం అనే దానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు. న్యాయవాదుల సంక్షేమాన్ని ప్రభుత్వ విధానాల్లో భాగం చేసుకొని, న్యాయవాదులకు వంద కోట్ల రూపాయలతో నిధితో అడ్వకేట్స్ వేల్ఫేర్ ట్రస్టు ను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పడిన ఏకైక ప్రభుత్వం టబిఆర్ఎస్ ప్రభుత్వం అని ధైర్యంగా చెప్పవచ్చు అని అన్నారు. ఈ నేపథ్యంలో,న్యాయవాద సంఘాలు,న్యాయవాదులు, ఈ సేవలను గుర్తుంచుకొని, బిఆర్ఎస్ పార్టీ చేసిన సేవలకు గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని న్యాయవాదుల మద్దతు బిఆర్ఎస్ కు అందించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపి కృష్ణ, బిఆర్ఎస్ లీగల్ సెల్ సినియర్ న్యాయవాదులు వై.బాబురావు, తోగరు రాజశేఖర్, యస్.విజయ భాస్కర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సినియర్ న్యాయవాదులు ఆర్.విజయ్ కుమార్, వి.నాగిరెడ్డి, వి.కోటం రాజు, జే.పద్మనాభరావు, జీ.రాంమూర్తీ, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, యర్ర కామేష్, బండ్ల రాజశేఖర్, డి. రాజేందర్, బిఆర్ఎస్ లీగల్ సెల్ భాధ్యులు సంకుబాపన అనుదీప్, సామంత్, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, మునికోటి రాకేష్, లావుడ్య రమేష్, థరవత్ రాధాకృష్ణ, సయ్యద్ ముజిబ్ ఉల్లా, మహేష్ ఆనంద్, మహిళా న్యాయవాదులు ఆడపాల మహాలక్ష్మి, కాకాటి నీలివేణి, జ్యోతి విశ్వకర్మ, అరుణ లత, బేబి షామిలి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయుడిలా అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ అందరిలో రావాలి

**త్రీటౌన్ సిఐ శివప్రసాద్**



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

ఉన్నతమైన ఆలోచనా విధానం, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ ఆంజనేయుడదని ఆ స్వామినీ నమ్ముకున్న వారికి ఎలాంటి భయం అవసరం లేదని త్రీటౌన్ సిఐ శివప్రసాద్ అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఉదయం రైతు బజార్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసాధారణ కార్యదక్షత, భయాన్ని, నిరాశ నిస్పృహలను దరిచేరనివ్వని ధీశక్తి ఆంజనేయుడి సొంతం అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆ శ్రీరామ భక్తుడి ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు.కమిటీ నిర్వాహకులు సిఐను శాలువాతో సన్మానించించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రేఖ రాజు, నమ్మి జగదీశ్, సుంకు కనకరాజు, పెద్దిరెడ్డి గోపి, అత్తులూరి అరుణ్, తెలంగాణ సురేష్, సుదర్శన్, నారాయణ సింగ్, ఏమునూరి శివ కృష్ణ, శీలం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల్లో భక్తుల రద్దీ



జయశంకర్ భూపాలపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి )

సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు ఘనంగా కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్‌ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారి దర్శనార్థం బారీ క్యూలైన్లలో నిలబడి భక్తిని చాటుకుంటున్నారు. పుష్కర స్నానానికి భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది సహా వాలంటీర్లు సమర్థంగా సేవలందిస్తున్నారు. భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా, వైద్య సహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో పుష్కరాల ముగింపుకు ఇంకా 4 రోజులు సమయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో యంత్రాంగం అన్ని ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు. భక్తులు పుష్కరాల్లో పాల్గొనాలని, సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.

## ఐకెపి సెంటర్ల నిర్లక్ష్యం



జయశంకర్ భూపాలపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి )

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం లోని ఎడ్లపల్లి ఐ కేపి సెంటర్న్ని సందర్శించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు వేల్పుల మహేందర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న సెంటర్లన్నీ సందర్శించి రైతులతో మాట్లాడి వారి కష్టాలు తెలుసుకొని రైతులు కష్టపడి వరి పండిస్తూ దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతన్నలకు కష్టాలు సెంటర్ నిర్వహించే నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల సరైన సమయంలో కాంటాలు నిర్వహించకపోవడం వల్ల ఆ కాల వర్షం వల్ల రైతులకు నష్టం వాటిల్లింది ప్రభుత్వ ఉన్నత అధికారులు ఈ సంఘటనపై స్పందించి రైతులకు పూర్తిస్థాయిలో కాంటాలు నిర్వహించాలని %చీ=జ% మండల కమిటీ పక్షాన కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య ఎన్ హెచ్ ఆర్ సి మండల ప్రధాన కార్యదర్శి తెప్పాల రజిత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అడవి ప్రాతం లో రోడ్డు ప్రమాదం



జయశంకర్ భూపాలపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి )

సరస్వతి పుష్కరాలకు వెళ్లి వస్తున్న కారు, పుష్కరాలు వెళ్తున్న ఆటో గురువారం జాతీయ పై భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ కు రెండు కిలోమీటర్ల సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదం లో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.వివరాలలోకి వెళితే హైదరాబాద్ చెందిన ఓ కుటుంబం పుష్కర స్నానం ముగించుకొని కాళేశ్వరం నుండి వాగనార్ కారులో భూపాలపల్లి వైపు వస్తున్న క్రమంలో జయశంకర్ జిల్లా చిట్యాల మండలం నైన్ పాక శివారు కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన మరో కుటుంబం 8 మంది ఆటోలో పుష్కర స్నానానికి కాళేశ్వరానికి వైపు వెల్తుండగా కారు-ఆటో ఎదురెదురుగా ఢీ కొన్నాయి. కాగా ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తుల కాళ్ళకు, చేతులకు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కారులో ప్రయానిస్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్సు లో భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రి కి తరలించగా కుమ్మరపల్లికి చెందిన విష్ణు, రజిత మార్గమధ్యలోనే మృతి చెందాగా మరో ఇద్దరు నరసింహ, ఫిర్దూత్ ల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. మిగతా క్షతగాత్రులకు భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లోనే చికిత్స అందిస్తున్నారు.

## అకాల వర్షం వల్ల నోటికాడి కూడు నేలపాలు



నల్గొండ/తిప్పర్తి మండలం మే 22(తెలంగాణ వాణి ప్రతినిధి)

తిప్పర్తి మండలం లో పలు గ్రామాలలో నిన్న పడ్డ అకాల వర్షానికి కొన్ని ఐకెపి సెంటర్లలో ధాన్యము బ్యాగులల్లో నింపి లారీల కొరత వల్ల నిలిచిన ధాన్యం మొత్తం వరుని దేవునికి అంకితమైనాయి.రైతులు ఈ వర్షానికి ఒక వంతు సంతోషపడుతూ మరొక వంతు బాధను వ్యక్తం చేస్తున్నారు ఆరు కాలాలు కష్టపడి పండించిన ధాన్యం సకాలంలో కొనుగోలు జరగలేదని నిన్నటి రోజు వర్షానికి నీటిపాలైతున్నది అని బాధపడుతున్నారు. వరుణ్ దేవుడు మృగశిర కార్తి రాకముందే భూమిపై రా వచ్చినందుకు దుక్కులు సేద్యం చేసుకునే అవకాశం కల్పించాడని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఐకేపీ సెంటర్ వాళ్లు త్వర త్వరగా ఉన్న కొద్ది ధాన్యాన్ని కూడా కాంటాలు వేసి ఎగుమతి చేయాలని వాపోతున్నారు.

# పిల్లలు పుట్టడం లేదని భార్యను ఇంటి నుండి గెంటివేసిన భర్త

**న్యాయం కోసం భర్త ఇంట ముందు ధర్నాకు దిగిన భార్య**



బూర్గంపహాడ్ మే 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

వేదమంత్రాల సాక్షిగా ఒకటైన జంట ఎవరికి వారే యమునా తీరులా అడుగులు వేసేటందుకు గర్భం దాల్చకపోవడమే కారణమా? వేరొక మహిళ మోజులో తిరగడమే కారణమా!ఇటీవల ప్రేమ వివాహాలు తల్లిదండ్రులు కుదిర్చి చేసిన వివాహాలు నిలకడగా నిలవడం లేదు అనడానికి ఇటీవల ఎన్నో సంఘటనలు ప్రస్తుతం అందరూ గమనిస్తూనే ఉన్నారు అందులో ప్రత్యేకించి వివాహేతర సంబంధాలే ప్రత్యేక కారణాలుగా నిలుస్తున్నాయి..అటువంటి సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో చోటుచేసుకుంది 2015 న పాత పాల్వంచ కు చెందిన బిందు అనే యువతకి సారపాక గ్రామానికి చెందిన కేసు పాక వీరన్న కు పెద్దల సమక్షంలో పెద్దమ్మ తల్లి గుడి సాయి గణేష్ ఫంక్షన్ హాల్ నందు వివాహం జరిగినది వీరి వివాహ జీవితం ఆరు సంవత్సరాలు ఆనందంగా కొనసాగి ఆ తర్వాత నుండి మార్పులు చోటుచేసుకున్నాయి కేసు పాక బిందు గర్భం దాల్చడం లేదని భర్త మొహం చాటేస్తూ ప్రేమగా పలకరించడం క్రమం క్రమంగా తగ్గిస్తూ తన ఇష్టానుసారంగా నడుచుకోవడం చేయడంతో ఇదే విషయం తన అత్తగారికి తన భర్త అన్నయినటువంటి తన బావగారికి బిందు తెలియజేసిన వారు కూడా పట్టించుకోకపోగా తన భర్తకి సపోర్టుగా నిలవడంతో కృంగిపోయిన బిందు దిక్కు తోచని స్థితిలో గడుపుతున్న క్రమంలో హఠాత్తుగా బిందు తల్లి కూడా చనిపోవడంతో మరింత కృంగిపోయిన బిందు ని తన భర్త, అత్త, బావ, తనను ఇంకా చులకనగా చూడడం వల్ల తన బాధను ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కాక దిక్కు తోచని స్థితిలో కాలం గడుపుతున్న క్రమంలో మరోసారి తన తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో భర్త ఇంటి వారు వేధింపులు ఎక్కువగా మారగా, భర్త అయినటువంటి వీరన్న తనను పూర్తిగా పట్టించుకోవడం మానేసి వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని నీకు గర్భఫలం లేదు నీకు పిల్లలు పుట్టరు నాకు నువ్వు వద్దు అంటూ గత నాలుగు నెలల క్రితం తనను సొంత ఇంటి నుండి తీసుకువెళ్లి అద్దె ఇంట్లో పెట్టి తనను వదిలేసాడంటూ అత్తగారి ఇంటి ముందు ధర్నాకు దిగడంతో సమాచారం తెలుసుకున్న ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ మహిళా సంఘాల వారు , దిశ కమిటీ మహిళలు బిందుకు అండగా నిలవగా విషయం తెలుసుకున్న జర్నలిస్టులు బిందు సమస్యపై ఆరా తీయగా ..2015లో తనకు వీరన్న అనే వ్యక్తితో పెళ్లి జరిగిందని తనకు కట్నం గా 25 లక్షల రూపాయలు ఇచ్చామని తనకు పిల్లలు పుట్టడం లేదని వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని నన్ను ఇంటి నుండి గెంటేసాడని నాకు న్యాయం కావాలని పోరాటం చేస్తున్నానని నా తల్లిదండ్రులకు ఈ ఇంటిని చూపించి, ఐ టి సి పి ఎస్ పి డి కర్మాగారంలో ఎంప్లాయ్ జాబ్ వస్తుందని, ఇదే కాక గాంధీ నగర్ లో మరొక ఇల్లు ఉందని 25 లక్షలు కట్నం తీసుకొని నన్ను ఒక అద్దె ఇంట్లో వదిలేసి కనిపించకుండా వెళ్లిపోయాడని తనకు తన భర్త కావాలని అదేవిధంగా నాకు ఏదైతే ఇల్లు చూపించారో అదే ఇంట్లో నేను నా భర్త ఉంటామని తాను రాకపోయినా సరే నేను అదే ఇంట్లో ఉంటాను అని నన్ను చూసుకోవడానికి తల్లి కూడా లేదని తండ్రికి ఆరోగ్యం బాగాలేదని నా పుట్టింటి వారు నా కొనిచ్చిన సామాన్లు పెట్టుకొని నేను ఉండడానికి ఇల్లు కావాలని నాకు న్యాయం చేయాలంటూ తన ఇంటి ముందు న్యాయం కోసం పోరాడుతున్నానని బాధితురాలు తెలిపింది

## వడ్డేపల్లి చెరువు గోపాల్ పూర్ నాలా పరిశీలన:!

**వరంగల్ మేయర్ గుండు సుధారాణి.!**



హనుమకొండ మే 22 (తెలంగాణ వాణి టౌన్)

వడ్డేపల్లి చెరువు నుండి గోపాల్పూర్ వెళ్లే నాలాను శుభ్రపరచు పనులను పరిశీలించిన గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు మున్సిపల్ కమీషనర్ అశ్విని తానాజీ , 56 డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ రాబోవు వర్షాకాలం వల్ల ఏర్పడే వరద నీటి ప్రవాహం మరియు అంతరాయం వల్ల ఏర్పడే సమస్యలను అధిగమించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మున్సిపల్ అధికారులతో చర్చించినారు.ఈ పర్యవేక్షణలో గోపాల్పూర్ చెరువులో నీటి నిల్వకు మరియు వరద నీటి ప్రవాహానికి సమస్యగా మారిన చెట్లను , తుంగను మరియు ఇసుక మేటలను తొలగించుటకు తీసుకోవాల్సినటువంటి సత్వర చర్యల గురించి చర్చించిన మేయర్ , వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు , మున్సిపల్ కమీషనర్ , కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ ,ప్రజాతంత్ర వేదిక అధ్యక్షుడు దశరథం, టీపీసీసీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కందుకురి పూర్ణచందర్ మున్సిపల్ అధికారులు ఇతర మున్సిపల్ సిబ్బంది తో డివిజన్ లో ఏర్పడేటువంటి వరద సమస్యను అధిగమించుటకు తీసుకోవలసినటువంటి సత్వర చర్యల గురించి మునిసిపల్ అధికారులతో చర్చించడం జరిగింది.ఈ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ,మున్సిపల్ అధికారులను మరియు ఇతర మున్సిపల్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్‌సిరంగి సునీల్ కుమార్ చెరువు పరిశుభ్రత గురించి చేపట్టిన పనుల పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూగోపాల్పూర్ చెరువులో పేరుకుపోయిన చెత్తను తీసివేయుటకు చర్యలను చేపట్టిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,మరియు మేయర్ గుండు సుధారాణి , మరియు మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ , సునీల్ కుమార్ ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు డివిజన్ ప్రజల పక్షాన తెలియజేశారు.??

## మీ సేవలో అక్రమాలు..

**-నిర్దేశిత రుసుమునకు మించి అధిక వసూల్..**




కన్నాయిగూడెం,తెలంగాణ వాణి:-

ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పలు రకాల సేవలను ప్రజలకు పారదర్శకంగా, సులభంగా, వేగంగా అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం మీ-సేవ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే వీటిపై పర్యవేక్షణ లేకపోవడంతో లక్ష్యం నీరుగారిపోతోంది. ప్రభుత్వం నిర్దేశించిన రుసుముల కంటే ప్రజల నుంచి నిర్వాహకులు అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారు.కన్నాయిగూడెం మండల మీ-సేవ కేంద్రాల నిర్వాహకులు అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం అన్నిశాఖల సేవలను ఒకేచోట అందించడంతోపాటు.. అవినీతికి చెక్ పెట్టాలని, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా ఉండాలనే ఉద్దేశంతో కన్నాయిగూడెం మండలానికి మీ- సేవ, ఆన్లైన్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రధానంగా విద్యార్థులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతోపాటు భూములు, వాహన రిజిస్ట్రేషన్లు, విశ్రాంత ఉద్యోగుల లైఫ్ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్లో చేర్పులు మార్పులు, జనన, మరణ విద్యార్థులు ఎక్కువగా నివాసం, కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు అవసరమవుతాయి.ఒక కులం సర్టిఫికెట్ కు 70 నుంచి 80 వరకు వసూల్ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మీ- సేవ కేంద్రానికి వెళ్లిన ప్రతి ఒక్కరి అవసరాలు ఆసరాగా చేసుకుని నిర్వాహకులు అదనపు దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి అధిక వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎల్కతుర్తిలో ఆపరేషన్ సిందూర్ ,తిరంగా యాత్ర




వర్ధన్నపేట : మే 22(తెలంగాణ వాణి ఆర్ సి)

ఆపరేషన్ సిందూర్ కార్యక్రమం నందు ఎస్సార్ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎలకతుర్తి పోలీస్ స్టేషన్ నుండి ఎలకతుర్తి సర్కిల్ వరకు గొప్ప తిరంగా యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమం దేశభక్తి, జాతీయ ఏకతను ప్రోత్సహించడం మరియు భారత జవాన్ల వీరత్వాన్ని స్మరించడానికి చేపట్టబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఆర్ అర్చన రెడ్డి, రిజిస్ట్రార్, ఎస్సార్ యూనివర్సిటీ హాజరయ్యారు. ఇతర గౌరవఅతిథులుగా డా. జి. భూపాల్ రాజ్, డీన్, వ్యవసాయ విభాగంబీ డా. అవ్వ సుధాకర్, డీన్, స్టూడెంట్ వెల్ఫేర్‌బీ డా. కె. రవీందర్, ఎన్ ఎస్ ఎస్ కో..ఆర్డినేటర్‌బీ మరియు ఎస్సై ప్రవీణ్ కుమార్, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎస్సార్ యూనివర్సిటీకి చెందిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు జాతీయ జెండాతో ర్యాలీలో పాల్గొని, దేశ భక్తిని చాటే నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల నుండి మంచి స్పందన పొందింది. మరియు యువత దేశ నిర్మాణంలో ఎలా కీలక పాత్ర పోషించ గలరో స్పష్టంగా చూపించింది. విశ్వ విద్యాలయాధికారులు ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ టీం మరియు వాలంటీర్ల శ్రమను అభినందించారు.

## హనుమాన్ జయంతి వేడుకలు



హుజూర్ నగర్ మే 22 తెలంగాణ వాణి


కేసరి ఆంజనీ దేవి దంపతుల ముద్దుల తనయుడు విర హనుమాన్ చైత్రమాసం శుక్లపక్షం పౌర్ణమి రోజున పుట్టాడు ఈయన ముద్ర స్వరూపం సూర్యున్ని చూసి ఎర్రని యాపిల్ పండు అనుకొని మ్రింగాలని చూస్తాడు అప్పుడు ఇంద్రుడు వజ్రాయుధంతో హనుమాన్ ని కొడతాడు అప్పుడు ఆయన పడిపోయి మరణిస్తాడు అప్పుడు వాయిదేవుడు నా బిడ్డనే కొడతావ అని వాయునంత స్తంభింప చేసి సకల జీవరాసులు పిట్టల్లాగా రాలిపోతారు అప్పుడు సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలగజేసుకుని మళ్లీ పునర్జీవనం కలగజేస్తాడు ఇది వైశాఖ శుక్ల చతుర్దశి అందువల్ల ఆయన నీ బ్రహ్మ తిరిగి లేపిన రోజు మరియు ఆయన జన్మించిన రోజు అందుకే ఈనాకి రెండుసార్లు పుట్టినరోజు వేడుకలు జరుపుతారు రాముడికి కృష్ణుడికి మరి ఏ దేవుడికి రెండుసార్లు జన్మదిన వేడుకలు లేవు ఒకే ఒక్క దేవుడు ఆ వీర హనుమాన్ కి రెండుసార్లు పుట్టినరోజు వేడుకలు జరుపుతరు

**రామునికి నమ్మినబంటు హనుమంతుడు**

హనుమాన్ జయంతి సందర్భంగా పడగరాయి గుట్ట స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయమునందు నిర్వహించారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నదానం దాత పొనుగుపాటి వెంకటేశ్వరరావు ఈయన ఆలయ ప్రధాన కార్యదర్శి ఆయన మాట్లాడుతూ భక్తులకు అన్నదానం చేయటం గొప్ప అదృష్టం అని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న బంగారాన్ని గంటలో బాధితులకు అప్పజెప్పిన బూర్గంపాడు ఎస్సై

బూర్గంపహాడ్ మే 22 (తెలంగాణ వారి ప్రతినిధి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో ఈస్ట్ గేటు ప్రాంతంలో బంగారాన్ని పోగొట్టుకున్న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన వెంటనే రంగంలోకి దిగి బూర్గంపాడు ఎస్సై రాజేష్ వారి సిబ్బంది విచారణ చేశారు. సుమారు 25 తులాల బంగారం బండి పై వెళ్తూ పోగొట్టుకున్న బాధితుడికి అండగా నిలిచి వారి బంగార వస్తువులను గంట సమయంలో అందజేయడం జరిగింది. పోలీసులంటే భరోసా... పోలీసులంటే నమ్మకం,నాల్గవ సింహం గా తమ బంగారాన్ని గంటలో చేదించి అందించినందుకు ఆ కుటుంబం వీరందరికీ ఎంతో రుణపడి ఉన్నట్లు హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నారు

RNI NO.APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం 23-05- 2025



## తెలంగాణ ఉద్యమకారుల మహా చండీ యాగం విజయవంతం చేయండి...!

- తెలంగాణ ఉద్యమకారుల ఫోం
ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి
- టీయుఎఫ్ కళాకారుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు యెల్ల పోశెట్టి

తెలంగాణ వాణి ఆర్సీ ఇంచార్జ్, మే 22,వేములవాడ :

వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర కళాకారుల విభాగం అధ్యక్షులు పోశెట్టి ఆధ్వర్యంలో,వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దర్శనం అనంతరం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా దేవాలయం ప్రాంగణ కేంద్రంలో మహా చండీయాగం పత్రిక వాల్పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి,మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, ఉత్తర తెలంగాణ మహిళ, అధ్యక్షురాలు అయిల ప్రసన్న, హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజూన్ 14,15,వ రోజున తెలంగాణ ఉద్యమకారుల మహా చండియాగం నిర్వహించడం జరుగుతుందని, ఉద్యమకారుల లక్ష్యం సిద్ధించాలని ఉద్యమకారుల కుటుంబాలు ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో విరజిల్లాలని ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు కావాలని ఈ యాగం నిర్వహించడం జరుగుతుందని, అమ్మ వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం విజయవంతం కావాలని,శ్రీ రాజారాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టమాని 33 జిల్లాల తెలంగాణ ఉద్యమకారులు అనేక సంఘాల, కుల సంఘాల, ప్రజాసంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, తెలంగాణ ప్రజలకు ఉద్యమకారులకు మంచి జరగాలనే ఉద్దేశంతో ఈ బృహత్తరమైన కార్యక్రమానికి మానకొండూరు నియోజకవర్గం,తిమ్మాపూర్ మండలం తపాల నరసింహస్వామి దేవస్థానం వేదిక కావడం మా అదృష్టమని,కనీవినీ ఎరుగని రీతిలో మహా చండీయాగం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు భాగం కాబోతున్నారని, కావున ఈ యొక్క కార్యక్రమం విజయవంతం కావాలని దేవి దేవతలను మనస్ఫూర్తిగా కోరుకోవడం జరుగుతుందని, జూన్ 14,15వ తేదీల్లో జరిగే ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య, జిల్లా న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్, ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల కోఆర్డినేటర్ బొడ్డు రాములు, ఉద్యమ కళాకారుల జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమయ్య, ప్రధాన కార్యదర్శి మనువాడ లక్ష్మీనారాయణ,జిల్లా సాహితీ సమితి ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ , నాయకులు దేవునూరి అ%శీ%కుష్,తాటి పెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు పండ్లు, మినరల్ వాటర్ పంపిణీ

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

తెలంగాణ వాణి ఆర్సీ ఇంచార్జ్, మే 22,వేములవాడ :

హనుమాన్ దీక్ష తీసుకుని కొండగట్టుకు హనుమాన్ జయంతి సందర్భంగా పాదయాత్రగా వెళ్లే స్వాములకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు దాతల సహకారంతో చల్లని మినరల్ వాటర్,అరటిపండ్లు అందించారు. ఇట్టి కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ రవీందర్,మహమ్మద్ అబ్దుల్ రఫిక్, పాత సంతోష్,ప్రతాప నటరాజు,పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్,సగ్గు రాహుల్, వొద్యాల వేణు,వనపర్తి కరుణాకర్, పిన్నింటి హనుమాండ్లు,జిల్లా రమేష్,రాజేశం,దెబ్బేటి రాజు, చేకుర్తి నవీన్,మాడిశెట్టి రమాదేవి గోపీ దంపతులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ధ్వంసమైన ఆలయాన్ని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు.



ఇబ్రహీంపట్నం మే 22 (తెలంగాణ వాణి విలేకరి)

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూర్ గ్రామంలో అకాల వర్షాలు ఉరుములు తో కూడిన పిడుగుపాటుకు గురై ఆంజనేయ స్వామి ఆలయ శిఖరం ధ్వంసం అయింది ఈ విషయం తెలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామంలోని ఆలయాన్ని సందర్శించి దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి అధికారుల దృష్టికి ఈ విషయాన్నితీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు ఆలయ పూజారి, నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏ లాల వెంకటరెడ్డి, వెంకటస్వామి, బుస రాజేశ్వర్, దామెర శ్రీనివాస్ ,లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జువ్వాడి

ఇబ్రహీంపట్నం మే 22 (తెలంగాణ వాణి విలేకరి)



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సందర్శించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ గతటీఆర్ఎస్ ప్రభుత్వం తప్ప తాలు పేరుతో కోతలు విధించనది అని అలాగే అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని గత ప్రభుత్వం కొనుగోలు చేయలేదనిరైతులకు నష్టం చేసిందని రాష్ట్రంలో ఇప్పుడు అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంఎలాంటి కోతలు లేకుండాతడిసిన దాన్యం కొనుగోలు చేసి సకాలంలో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏలాల వెంకట్ రెడ్డి, కోటగిరి వెంకటస్వామి, రాజేష్ భూస రాజేశ్వర్, దామెర శ్రీనివాస్,లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్రలో పాల్గొన్న బిజెపి శ్రేణులు.

హుస్నాబాద్ మే 22 (తెలంగాణ వాణి ఆర్ సి)



కరీంనగర్ లో కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ ఆధ్వర్యంలో జరిగే హిందూ ఏక్త యాత్రలో హుస్నాబాద్ పట్టణ ఏక్తా యాత్ర కన్వీనర్ దొడ్డ శ్రీనివాస్ ఇందు ఏక్తా యాత్రలో పాల్గొన్న బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తోట స్వరూప ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య శిశుమందిర్ ప్రధాన చార్యులు గట్టు రమాదేవి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్ పట్టణ బిజెపి అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాజేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాయకుంట చందు, తగరం లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య, భోగ మహేశ్వర్, మహేష్, గాదాసు రాం ప్రసాద్ వేల్పుల నాగార్జున, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి భూ శంకర్, ప్రధాన కార్యదర్శి ఎర్రోజు సాయికృష్ణ,సీనియర్ నాయకులు వడ్డేపల్లి లక్ష్మయ్య, మురళీమోహన్, వరయోగుల అనంత స్వామి, బూత్ అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రశాంత్, మల్లం ప్రశాంత్, పోగుల శేఖర్,లకావత్ శారద, అనిత,వద్దుల అశోక్,గూడూరు శ్రీనివాస్, మల్లెత్తుల మహేష్, లక్ష్మయ్య, సంపత్, బిజెపి ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా కరీంనగర్ సహా 103 రైల్వే స్టేషన్ల ప్రారంభం

- కేంద్ర మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి.
- కరీంనగర్-హసన్ పర్తి నూతన రైల్వే లేన్ నిర్మాణంపై త్వరలో నిర్ణయం.
- రూ.1480 కోట్ల వ్యయమవుతుందని డీపీఆర్ సిద్ధమైంది.
- కరీంనగర్ తిరుపతి రైలు వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటా.
- కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్.
- పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం, ఎమ్మెల్సీలు కొమరయ్య, అంజిరెడ్డి.



కరీంనగర్ బ్యూరో మే 22 (తెలంగాణ వాణి)

“గతంలో బీఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నరు. ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా మావల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నరు. మాటలు కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి” అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమ్రుత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగన్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు. ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రద్దీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గురువారం దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంజయ్ తోపాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు..దేశవ్యాప్తంగా “అమృత్ భారత్” పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులందరికీ నమస్కారం. దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను “అమృత్ భారత్” పథకం కింద ఆధునీకరిస్తున్నం... వీటిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ఈరోజు ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకోవడం సంతోషం..మీకు తెలుసు... గతంలో, ఇప్పుడు రైల్వే స్టేషన్ ఎట్లా ఉందో తెలుసు. బీఆర్ఎస్ పాలనలో లేఖలకే పరిమితమయ్యారే తప్ప చేసిందేమీ లేదు. లేఖలు రాసి దులుపుకోవడం కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి. ఇయాళ రైల్వే స్టేషన్ లో సదుపాయాలను చూసి సెల్ఫీలు తీసుకునే పరిస్థితి వచ్చింది. ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుంది. ఈ మూడు రంగాల అభివృద్ధి తరువాతే అమెరికా అగ్రరాజ్యమైంది. ఇది గమనించే రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు... మోదీ పట్టుదల, అకుంఠిత దీక్షవల్లే ఇయాళ రైల్వే స్టేషన్ల రూపురేఖలన్నీ మారిపోతున్నయ్..మోదీ పాలనలో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. గత 11 ఏళ్లలో తెలంగాణలో 20కి పైగా ప్రాజెక్టులు... 2,298 కిలోమీటర్ల మేర పనులు చేపట్టినం. ఒక్క తెలంగాణలోనే 42 వేల 119 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు 5 వేల 337 వేల కోట్ల రూపాయలు కేటాయించినం.కరీంనగర్ రైల్వే స్టేషన్ గతానికి, ఇప్పటికీ ఉన్న తేడా చూడండి... రూ.27 కోట్లకుపై వెచ్చించి ఆధునీకరణ పనులు పూర్తి చేసినంక స్టేషన్ రూపురేఖలే మారిపోయిన్. ఎయిర్ పోర్టును తలపిస్తోంది. లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ఓవర్ బ్రిడ్జిలు, ఏసీ వెయిటింగ్ హాళ్లు, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, టాయిలెట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు, సోలార్ పవర్ ప్లాంట్, రోడ్డు అభివృద్ధి, ప్లాట్ఫారం షెల్టర్ల ను చూస్తుంటే ముచ్చటేస్తోంది. రాత్రిపూట ఇంకా అందంగా కన్పిస్తోంది. ప్రజలంతా ఇక్కడికి వచ్చి సెల్ఫీలు దిగుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు.వాస్తవానికి కరీంనగర్ తోపాటు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా అమ్రుత్ భారత్ పథకంలో చేర్చాలని గతంలో రైల్వే మంత్రిని కోరాం. తొలుత కరీంనగర్ కు ఒప్పుకున్నారు. వచ్చేసారి జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా అమ్రుత్ పథకంలో చేర్చుతామని రైల్వే మంత్రి హామీ ఇచ్చారు. ఆ దిశగా క్రుషి చేస్తా. వచ్చే నెలాఖరులోగా ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో ఒక లైన్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. హసన్ పర్తి కరీంనగర్ రైల్వే లేన్ ఏర్పాటుకు సంబంధించి సర్వే నిర్వహించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా రూపొందించాం. 61 కి.మీల మేరకు ఈ రైల్వే లేన్ ను నిర్మించడానికి రూ.1480 కోట్లు వ్యయమవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారు. దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకోబోతోంది. కరీంనగర్ నుండి తిరుపతి రైలు ప్రతిరోజు నడిపేలా చూడాలని గతంలో నేను కేంద్ర రైల్వే మంత్రిని కోరాను. సాంకేతిక సమస్యలవల్ల సాధ్యం కాలేదు. వారానికి రెండుసార్లు ట్రైన్ నడిపేందుకు అంగీకరించి ఆ మేరకు చర్యలు తీసుకున్నారు. సాంకేతిక ఇబ్బందులను అధిగమించి వారానికి నాలుగుసార్లు నడిపేలా క్రుషి చేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# వేములవాడ ఆలయ విస్తరణ పనులు

- శృంగేరి పీఠం అనుమతితో ఆలయ అభివృద్ధి పనులు.
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
- 30 రోజులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి.
- పేదల ఆత్మ గౌరవం పెంపోందించేలా సోంతింటి కల సాకారం.
- వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో ౨ ండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు .
- జిల్లా కలెక్టర్ తో కలిసి పంపిణీ చేసిన ప్రభుత్వ విప్.



సిరిసిల్ల మే 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రణాళికా బద్ధంగా విస్తరణ పనులు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత క్రింద 484 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ఇండ్లు లేని నిరు పేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు. గతంలో అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రాలేదని గుర్తు చేశారు. రాబోయే 4 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 చోప్పున ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మనం ప్రాంతంలో వేయి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. గతంలో పాలకులు వేములవాడ ఆలయానికి 100 కోట్లు విడుదల చేస్తామని మోసం చేశారని, నేడు ప్రజా ప్రభుత్వంలో వేములవాడ ఆలయ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.వర్షాకాలం ముగిసిన తర్వాత 3వ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు.గుడి చెరువు లో మురుగు నీరు కల్వకుండా 9 కోట్ల ఖర్చు చేసి నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. మూల వాగు శుభ్రం చేస్తున్నామని అన్నారు. వేములవాడ ఆలయ విస్తరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని, ఆలయం మూసివేస్తామని అపోహలు సృష్టిస్తున్నారని, భక్తులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి నిత్యం స్వామివారికి నిత్యకృత్యం కైకంకర్యాలు జరుగుతాయని అన్నారు.గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు. 400 గజాల నుంచి 600 గజాల లోపు ఏంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా 5 లక్షల సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ దశలో 1లక్ష రూపాయల, గోడల దశలో 1లక్ష వేలు, స్లాబ్ దశలో 2లక్షలు ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.ఇంటి జాగా లేని నిరు పేదలకు కూడా రెండవ దశలో ఇండ్లు తప్పకుండా ఇస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలో పేదలకు అసైన్మెంట్ భూముల పంపిణీ చేసింది తమ హయంలో మాత్రమేనని, గత 10 సంవత్సరాల కాలంలో అసైన్మెంట్ కమిటీలు లేవని, నేడు మరోసారి భూ భారతి లో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు. రాజీవ్ యువ వికాసం క్రింద 4 వేల మంది యువతకు త్వరలో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు సబ్సిడీ విడుదల చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి స్థాయి సహకారం అందిస్తామని, ప్రభుత్వం తరపున ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు వైస్ చైర్మన్ రాకేష్ సెస్ డైరెక్టర్ ఉమా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

- భాగ్యరెడ్డి వర్మ చరిత్ర అందరూ తెలుసుకోవాలి.
- వచ్చే జయంతిలోగా సుడానిధులతో భాగ్యరెడ్డి వర్మ కాంస్య విగ్రహం ఏర్పాటుకు హామీ.
- జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.

కరీంనగర్ బ్యూరో మే 22 (తెలంగాణ వాణి)



దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ మరియు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, మనకొండూర్ మాజి శాసనసభ్యుడు అరేపల్లి మోహన్ లు పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్య, అభివృద్ధి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906–1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే జయంతిలోగా సుడా నిధులతో భాగ్యరెడ్డివర్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అదే విధంగా ఐలాండ్ సుందరీకరణకు నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తదనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్,భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షుడు కాడే శంకర్, కార్యనిర్వహణ అధ్యక్షుడు బొగ్గుల మల్లేశం, మాల జేఏసీ నాయకులు, మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మేడి మహేష్,దండి రవీందర్,దామెర సత్యం జుంజుపల్లి వివేక్, సొడమల్ల సన్నీ ఎడ్వర్డ్, దార స్వరూప, మెడి అంజయ్య, వెన్నం రాజ మల్లయ్య, గంటల రేణుక, గంటల మహేందర్, మద్దెల రాజేందర్,బూర రేణుక, సంబోధిత లత, యనుమల మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

తెలంగాణ వాణి ఆర్సీ ఇంచార్జ్,మే 22,వేములవాడ :

వేములవాడ పట్టణంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు గురువారం రోజున జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో రెండో విడత కింద 484 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు.బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన తర్వాత లక్ష రూపాయల,గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు,స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని సూచించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని, నిర్మాణానికి అవసరమైన ఇసుకని ఉచితంగా సరఫరా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు,మునిసిపల్ కమిషనర్,సంబంధిత అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

# సినీ వినోదం

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana

## షారుఖ్ సూపర్ ఐడియా



జనాలు థియేటర్లకు రావడాన్ని తగ్గించడం వెనుక కారణం క్వాలిటీ కంటెంట్ లేకపోవడమే కావొచ్చు కానీ అంతకన్నా సీరియస్ గా చూడాల్సిన సమస్య మరొకటి ఉంది. అదే టికెట్ రేట్లు, స్నాక్స్ ధరలు. గత కొన్నేళ్లుగా థియేటర్ ఎక్స్ పీరియన్స్ చాలా ఖరీదుగా మారిపోయింది. ముఖ్యంగా మల్టీప్లెక్సులు వచ్చాక వీటి వ్యయం తట్టుకోలేక మధ్య తరగతి జనాలు ఓటిటి, పైరసీకి అలవాటు పడ్డారు. ఇది బాలీవుడ్ వ్యాపారాన్ని తీవ్రంగా పట్టి పీడిస్తోంది. అందుకే అప్పుడప్పుడు 99 రూపాయల టికెట్లు, వన్ ప్లస్ వన్ ఆఫర్లు ఇస్తూ ఉంటారు. అయినా సరే పరిస్థితి ఏమంత మెరుగ్గా లేదు. దీనికి షారుఖ్ ఖాన్ ఒక సూపర్ ఐడియా ఇచ్చాడు. తాజాగా జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ 2025లో అతిథిగా పాల్గొన్న షారుఖ్ ఖాన్ ఒక ప్రతిపాదన తెచ్చాడు. ప్రతి ఊరిలో చీప్ థియేటర్లు ఉండాలని, వాటిలో భాషతో సంబంధం లేకుండా భారతీయ చిత్రాలు ప్రదర్శించాలని, టికెట్ రేట్లు అందుబాటులో ఉండేలా చూసుకుంటే ఫుట్ ఫాల్స్ పెరుగుతాయని వివరించాడు. షారుఖ్ అన్నదాంట్లో లాజిక్ ఉంది. సగటున 200 నుంచి 500 రూపాయల మధ్యలో మల్టీప్లెక్స్ టికెట్ రేట్లు ఉంటున్నాయి. పుష్ప, ఆర్ఆర్ఆర్, కల్కి లాంటి ప్యాన్ ఇండియా మూవీస్ అయితే ఓకే కానీ మార్కెట్ తక్కువగా ఉండే కొందరు టయర్ 2 హీరోలకు సైతం ఈ పద్ధతినే ఫాలో అవుతున్నారు నిర్మాతలు. దీని వల్ల కామన్ మ్యాన్ దూరమైపోయాడు. ఒకవేళ షారుఖ్ అన్నట్టు వంద లోపే టికెట్లు అమ్మేలా సాధారణ వసతులు ఉన్న సింగల్ స్క్రీన్లు ఏర్పాటు చేస్తే హిట్టు ఫ్లాపుతో సంబంధం లేకుండా ఎక్కువ జనాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఐడియా అయితే చెప్పాడు.

..........................


## మావయ్య నాకు స్ఫూర్తి



ఏ ముహూర్తంలో మొదలయ్యిందో కానీ మెగా ఫ్యాన్స్, అల్లు అభిమానుల మధ్య తరచు ఆన్ లైన్ గొడవలు జరగడం చూస్తూనే ఉన్నాం. డిజె ఈవెంట్లో చెప్పను బ్రదర్ తో మొదలైన ఈ రచ్చ పుష్ప 2ని టార్గెట్ చేసుకునే దాకా వచ్చింది. గత కొన్నేళ్లుగా ఉద్దేశపూర్వకంగానే బన్నీ ఎక్కడా చిరంజీవి ప్రస్తావన తేవడం లేదని, తనకు ఎవరి మద్దతు అవసరం లేదనే తరహాలో ప్రవర్తిస్తున్నాడని మెగా ఫ్యాన్స్ చేసే కామెంట్. అలాంటిదేమి లేదు, సందర్భం వచ్చినప్పుడు మావయ్య మీద ప్రేమను ఐకాన్ స్టార్ ప్రదర్శిస్తూనే ఉంటాడని ఇటువైపు నుంచి వచ్చే కౌంటర్. తాజాగా జరిగిన వేవ్స్ సమ్మిట్ 2025లో దీనికి చెక్ పెట్టే ప్రయత్నం చేశాడు బన్నీ. స్టేజి మీద ఉన్న యాంకర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా తనకు గొప్ప స్ఫూర్తి ఇచ్చిన వాళ్లలో మావయ్య మెగాస్టార్ చిరంజీవి ఒకరని, ఆయన ప్రభావం నామీద చాలా బలంగా పని చేసిందని చెప్పుకొచ్చాడు. ఈ మాటలు చెబుతున్నప్పుడు సభికుల నుంచి చప్పట్లు వినిపించడం విశేషం. ఇప్పుడీ వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. పుష్ప 2కి సంబంధించి సంధ్య థియేటర్ దుర్ఘటన జరిగినప్పుడు బన్నీ స్వయంగా చిరంజీవి ఇంటికి వెళ్లి జరిగిందంతా వివరించి ఫోటో కూడా తీసుకొచ్చాడు. తర్వాత మళ్ళీ ఈ కలయిక జరగలేదు. ఇప్పుడు వేవ్స్ లో అల్లు అర్జున్ తానుగా చిరు గురించి గొప్పగా చెప్పడం గమనించాల్సిన విషయం. దీన్ని బట్టి అర్థం చేసుకోవాల్సింది ఏంటంటే హీరోలు బంధుత్వం ఉన్నా లేకపోయినా అందరూ ఒకటే. పైకి ఫ్యాన్స్ ఏదో విభేదాల పేరుతో ఆన్ లైన్ వార్స్ చేసుకుంటారు కానీ అలాంటివి స్టార్ల మధ్య ఉండవు. మెగా అల్లు కుటుంబాలు కలిసి ఎన్నో పండగలు చేసుకున్నాయి.

..........................

## మే వచ్చినా మౌనంలోనే వీరమల్లు



మే నెల వచ్చేసింది. ఇంతకు ముందు చెప్పిన ప్రకారం తొమ్మిదో తేదీ రావాల్సిన హరిహర వీరమల్లు నిర్మాణ సంస్థ చెప్పకుండానే తనంతట తానే వాయిదా పడిపోయింది. దాని స్థానంలో సింగిల్, శుభం వస్తున్నాయి. సరే పోనీ రెండు మూడు వారాలు ఆలస్యంగా అయినా వస్తుందా అంటే ఆ సూచనలూ కనిపించకపోవడం ఫాన్స్ లో ఆందోళన రేపుతోంది. పవన్ కళ్యాణ్ ఇవ్వాల్సిన నాలుగైదు రోజుల డేట్లకు ఏదో ఒక అడ్డంకులు వస్తూనే ఉన్నాయి. రాజకీయ కార్యకలాపాల్లో బిజీగా ఉన్న పవన్ షూటింగ్ కు సరిపడా కాల్ షీట్స్ ఇవ్వలేకపోవడం రిలీజ్ డేట్ నిర్ణయం మీద తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఈ లెక్కన మేలో లేదంటే నెక్స్ట్ ఆప్షన్ జూనే. అదైనా పక్కాగా ఫిక్స్ చేసుకుని ఎలాంటి పోస్ట్ పోన్లు లేకుండా విడుదల తేదీ ప్రకటిస్తే అభిమానులు రిలాక్స్ అవుతారు. అసలే ఇంత పెద్ద ప్యాన్ ఇండియా మూవీకి బజ్ లేకపోవడం కొనాలని చూస్తున్న బయ్యర్ల మదిలో సవాలక్ష అనుమానాలు రేపుతోంది. పోనీ ఏదైనా ట్రైలర్ లాంటి ప్రమోషన్ కంటెంట్ తో వాటికి చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారా అంటే అదీ లేదు. దర్శకుడు జ్యోతి కృష్ణ పోస్ట్ ప్రొడక్షన్ లో బిజీగా ఉన్నాడు. నిర్మాత ఏఎం రత్నం అసలు బయట కనిపించడమే మానేశారు. పోనీ కీరవాణిని ఏమైనా అడుగుదామా అంటే దర్శనం అపురూపమైపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో హరిహర వీరమల్లుని త్వరగా తీసుకురావడం ఎలాగో అంతు చిక్కడం లేదు. జూన్ 20, 27 తేదీల్లో కుబేర, కన్నప్ప లాంటి ప్యాన్ ఇండియా సినిమాలున్నాయి. వాటిని డిస్టర్బ్ చేయడం న్యాయం కాదు. సో మొదటి రెండు వారాల్లో రావడం మంచి నిర్ణయం అవుతుంది. లేదూ జూలైకు వెళ్లే ఆప్షన్ కూడా చూడొచ్చు.

........................



## థియేటర్లు నిండుతున్నాయి

సరైన సినిమా రాక ప్రేక్షకులు థియేటర్లకు దూరమై గత నెల రోజులుగా డిస్ట్రిబ్యూషన్ వర్గం చూస్తున్న నరకం అంతా ఇంతా కాదు. కొన్ని చోట్ల సింగల్ స్క్రీన్లు మూసేసే పరిస్థితి. కనీసం జీతాలు ఇచ్చేంత కలెక్షన్ రాకపోతే వాటి యాజమాన్యం అంతకన్నా ఏం చేస్తుంది. కానీ హిట్ 3 ది థర్డ్ కేస్ వాతావరణాన్ని మార్చేసింది. రెండు మూడు రోజుల ముందు నుంచే అడ్వాన్స్ బుకింగ్స్ లో భారీ ఫిగర్లు నమోదు చేసిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ఉదయం ఆట నుంచే పాజిటివ్ టాక్ రావడంతో బయ్యర్లు ఊపిరి పీల్చుకుంటున్నారు. చాలా చోట్ల షోలు ఫుల్ అయిపోయి అదనంగా జోడించాల్సిన అవసరంలో ఏ మాత్రం అవకాశం ఉన్నా సర్దుబాటు చేస్తున్నారు,. ఇవాళ నిర్వహించిన చిన్న ప్రెస్ మీట్ లో దిల్ రాజు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ప్రేక్షకులు వస్తారా రారా అని టెన్షన్ పడుతున్న టైంలో హిట్ 3 ఆక్సీజెన్ అయ్యిందని, బ్లాక్ బస్టర్ టాక్ తో అంతకంతా పెరుగుతూ పోతోందని నానితో సంతోషాన్ని పంచుకున్నారు. నాని మాట్లాడుతూ నా జడ్జ్ మెంట్ మరోసారి నిజమని రుజువు చేసినందుకు కృతజ్ఞతలు చెప్పాడు. పోటీ అవుతుందనుకున్న రెట్రోకి తెలుగులో ఆశాజనకమైన టాక్ లేదు. డీసెంట్ ఆక్యుపెన్సీలు కనిపించాయి కానీ అవి వీకెండ్ వరకు ఎంత శాతం స్థిరంగా ఉంటాయనేది చెప్పలేం. హిట్ 3 ఓవర్ ఫ్లోస్ పలుచోట్ల రెట్రోకు ఉపయోగపడుతున్న వైనం సుస్పష్టం. మొత్తానికి హిట్ 3కి వచ్చిన రెస్పాన్స్ కి అందరూ హ్యాపీనే. కాకపోతే దీన్ని ఇలాగే నిలబెట్టుకుంటూ రెండో వారం కూడా కొనసాగించాలి. ఏపీలో టికెట్ రేట్లు పెంచిన ప్రభావం ఏమంత నెగటివ్ కాలేదు. ఇచ్చిన రేటుకి న్యాయం జరిగిందని ఆడియన్స్ ఫీలవుతున్నారు.

.....................

## 'శుభం'కు అగ్రసంస్థల చేయూత

సమంత నిర్మాతగా మారి శుభం అనే చిన్న సినిమా తీసింది. మే 9 రిలీజ్. అందరూ కొత్తోళ్లే. దర్శకుడు ప్రవీణ్ ఇంతకు ముందు నెట్ ఫ్లిక్స్ కోసం సినిమా బండి తీస్తే మంచి పేరు తీసుకొచ్చింది. శుభం ట్రైలర్ చూశాక జనం కాసింత నవ్వుకున్నారు కానీ ఖచ్చితంగా థియేటర్లకు వెళ్లాలనే రేంజ్ లో ఆసక్తి పెంచలేకపోయిన మాట వాస్తవం. ముందు సస్పెన్స్ గా పెడదామనుకున్న సమంత క్యామియోని ఇందులోనే రివీల్ చేశారు. కారణం బిజినెస్ యాంగిల్. ఎంత సామ్ ప్రొడ్యూసర్ అయినా కేవలం కొత్త మొహాల మీద బిజినెస్ జరగడం కష్టం. అందులోనూ హిట్ 3 వచ్చిన ఎనిమిది రోజులకు థియేటర్లకు రావడమంటే రిస్క్ ఉంటుంది. సరే బజ్ సంగతి ఎలా ఉన్నా శుభం కోసం అగ్ర డిస్ట్రిబ్యూషన్ సంస్థలు తలో చేయి వేస్తున్నాయి. నైజాం పంపిణి బాధ్యతను మైత్రి తీసుకోగా ఏసి సీడెడ్ కోసం సురేష్ బాబు ముందుకొచ్చారు. ఫలితంగా శుభంకు చెప్పుకోదగ్గ థియేటర్లు దక్కుతాయి. రిలీజ్ ఛార్ట్ లో మంచి స్క్రీన్లు కనిపిస్తాయి. దీని ద్వారా ప్రేక్షకుల్లో అటెన్షన్ తెచ్చే ప్రయత్నాలు పెంచుకోవచ్చు. ఒకరకంగా సామ్ కు ఇదంతా బలమైన సపోర్ట్ కానుంది. పాజిటివ్ టాక్ వస్తే వీటి మద్దతు మరింత బలమై రెండో వారంలో థియేటర్లు హోల్డ్ చేసుకోవడానికి ఉపయోపడుతుంది. తద్వారా బ్రేక్ ఈవెన్ దాటేసి లాభాలు అందుకోవడానికి ఛాన్స్ ఉంటుంది. కాకపోతే శుభంకి పోటీ పరంగా రిస్క్ లేకుండా అయితే ఉంది. శ్రీవిష్ణు సింగిల్ మీద బజ్ పెరుగుతోంది. ట్రైలర్ వచ్చాక యూత్ దృష్టి దాని వైపు వెళ్ళింది. జగదేకవీరుడు అతిలోకసుందరిని భారీ ఎత్తున 2డి, 3డి లో రీ రిలీజ్ చేస్తున్నారు. వైజయంతి సంస్థ కాబట్టి వీళ్ళ ప్లానింగ్ ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు. సో శుభంకు సూపర్ హిట్ టాక్ వస్తేనే వీటిని తట్టుకుంటుంది.

......................

## మెగా ఫ్యామిలీలోకి కొత్త మెంబర్?



టాలీవుడ్లో ఒక సెలబ్రెటీ జంట తల్లిదండ్రులు కాబోతున్నారని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. చాలామంది ఆ జంట అక్కినేని నాగచైతన్య–శోభిత ధూళిపాళ్లనే అంటూ వారి ఫొటోలు పెట్టి శుభాకాంక్షలు చెప్పడం మొదలుపెట్టారు. పెళ్లయిన కొన్ని నెలలకే గుడ్ న్యూస్ చెప్పేశారే అంటూ ఆశ్చర్యపోతున్నారు. కానీ చైతూ–శోభిత తల్లిదండ్రులు కాబోతున్నారనే వార్త వాస్తవం కాదన్నది లేటెస్ట్ న్యూస్. ఈ శుభ వార్త మెగా ఫ్యామిలీకి సంబంధించినది అట. రెండేళ్ల కిందట పెళ్లి చేసుకున్న ఈ జంట.. ఇప్పుడు తమ కుటుంబంలోకి కొత్త మెంబర్‌ను ఆహ్వానించడానికి సిద్ధమైందట.లావణ్య ప్రెగ్నెంట్ అనే విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. త్వరలోనే అఫీషియల్ న్యూస్ బయటికి రావచ్చు. 2017లో వచ్చిన 'మిస్టర్' చిత్రంలో కలిసి పని చేసిన సమయంలో వరుణ్, లావణ్యల మధ్య స్నేహం మొదలై అది తర్వాత ప్రేమకు దారి తీసింది. ఈ జంట 'అంతరిక్షం' చిత్రంలోనూ కలిసి నటించింది. అప్పుడే ప్రేమ బలపడింది. 2023లో ఈ జంట పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత లావణ్య సినిమాలకు దాదాపు దూరమైనట్లే కనిపించింది. ఐతే మూడు నెలల కిందటే ఆమె ప్రధాన పాత్రలో 'సతీ లీలావతి' అనే సినిమా మొదలైంది. తమిళంలో ఆమె 'తనల్' అనే సినిమాను పూర్తి చేసేసింది. 'సతీ లీలావతి' సినిమా చేతిలో ఉండగానే.. లావణ్య ప్రెగ్నెంట్ అనే వార్త బయటికి వచ్చింది.

..........................

## అది నాకే దక్కిన అదృష్టం

మెగాస్టార్ చిరంజీవి–, రామ్ చరణ్‌లు కలిసి చేసిన డాన్స్‌కు కొరియోగ్రఫీ అందించడం ఎంత అదృష్టమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ అదృష్టం శేఖర్ మాస్టర్‌కు రెండు సార్లు దక్కడం విశేషం. చిరంజీవి, రామ్ చరణ్ మొదటి సారి మగధీర సినిమాలో పాటలో కనిపించారు. ఆ పాటలో చిరంజీవి ఓల్డ్ వీడియోను గ్రాఫిక్స్‌తో కంపోజ్ చేసి రామ్ చరణ్, చిరంజీవి కలిసి డాన్స్ చేసేలా చూపించారు. ఆ తర్వాత ఆచార్య సినిమాలో చిరంజీవితో పాటు రామ్ చరణ్ కూడా నటించడంతో వీరిద్దరి కాంబోలో పాట ఉంది. మొత్తానికి ఈ రెండు సార్లు వారిద్దరూ కలిసి కాలు కదిపారు. రెండు సార్లు కూడా చిరంజీవి–, రామ్ చరణ్‌లు కలిసి చేసిన పాటలకు కొరియోగ్రఫీని శేఖర్ మాస్టర్ అందించడం విశేషం. తాజాగా ఆ విషయాన్ని గురించి శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ "సాధారణంగా చిరంజీవికి కొరియోగ్రఫీ చేయడం అంటేనే చాలా పెద్ద విషయం. అలాంటిది చిరంజీవి, రామ్ చరణ్ కలిసి చేసిన పాటలకు కొరియోగ్రఫీ అందించే అవకాశం రావడం అనేది నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇండస్ట్రీలో ఇప్పటి వరకు ఏ కొరియోగ్రాఫర్‌కి దక్కని అదృష్టం నాకే దక్కింది. ఇద్దరినీ కలిపి డాన్స్ చేయించే అవకాశం నాకు దక్కడం, అదీ రెండు సార్లు నాకే దక్కడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను"అని అన్నారు.

Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMANAGR-505 001(T.S), EDITOR: JERIPOTHULA SAMPATH, RNI NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com